### గ్రామ పంచాయతీల్లో

# ముమ్మరంగా ఆడిట్




**నల్గొండ -నవభూమి:** గ్రామ పంచాయతీల్లో ఆడిట్ ప్రారంభమైంది. ఆదాయ, వ్యయాలపై అధికారులు లెక్కలు తీస్తున్నారు.2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంచాయతీలు చేసిన ఖర్చులు, వాటికి సంబంధించిన బిల్లులు, ఓచర్లు సరిగ్గా ఉన్నాయో, లేవో పరిశీలిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1720 గ్రామ పంచాయతీలు ఉండగా.. నిత్యం కొన్ని పంచాయతీల్లో ఆన్‌లైన్ ఆడిట్ జరుగుతోంది. ఈ ప్రక్రియ డిసెంబరు 31వ తేదీ నాటికి పూర్తి చేసి నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. తప్పులకు తావు లేకుండా..గతంలో మాన్యువల్‌గా జరిగే ఆడిట్ ప్రక్రియ మూడేళ్ల నుంచి ఆన్‌లైన్‌లో చేపడుతున్నారు. పంచాయతీ దస్త్రాలను సరిచూశాక వివరాలను నేరుగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఒకసారి నమోదు చేస్తే మళ్లీ సవరించే అవకాశం ఉండదు. అందుకే తప్పులకు తావులేకుండా వివరాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. చిన్న పంచాయతీలైతే ఒక్క రోజులోనే పరిశీలన పూర్తయ్యే అవకాశం ఉంది. పెద్ద పంచాయతీలు రెండు, మూడు రోజులు పడుతోంది.షెడ్యూల్ ఖరారు గ్రామ పంచాయతీల అభివృద్ధి, వివిధ కార్యకలాపాల నిర్వహణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేస్తాయి. ఇవి కాకుండా ప్రజలు కూడా పన్నులు చెల్లిస్తుంటారు. ఈ నిధులను పాలకవర్గాలు సక్రమంగా ఖర్చు చేస్తున్నాయో, లేవో ఆడిట్ శాఖ లెక్కలు తీసి సరిచూస్తుంది. ఏటా నిర్వహించే ఈ ప్రక్రియ కోసం ఉమ్మడి జిల్లాలో ఏయే పంచాయతీ ఆడిట్ ఏ రోజు చేస్తారో షెడ్యూల్ ఖరారు చేశారు. దీని ప్రకారం ఆయా పంచాయతీ కార్యదర్శి ఆడిటర్ వచ్చేలోగా దస్త్రాలను సిద్ధం చేసి ఉంచాలి. అనివార్య కారణాలతో కార్యదర్శి లేదా ఆడిటర్లు హాజరు కాకుంటే మరో తేదీ కేటాయిస్తారు. ప్రస్తుతం నల్గొండ జిల్లాలో 13 మంది ఆడిటర్లు పంచాయతీల దస్త్రాలను పరిశీలిస్తున్నారు. సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లోనూ ఆడిట్ ముమ్మరంగా కొనసాగుతోంది.మార్కెట్లు, గ్రంథాలయాల్లో పూర్తి: పి.కృపాకర్‌రావు జిల్లా ఆడిట్‌శాఖ అధికారి, నల్గొండ గ్రామ పంచాయతీల్లో జమ, ఖర్చుల పరిశీలన ప్రక్రియ వేగంగా సాగుతోంది. నవంబరు చివరి నాటికి పూర్తి చేయాలనే లక్ష్యం నిర్ణయించాం. ఇప్పటికే వ్యవసాయ మార్కెట్ కమిటీలు, జిల్లా గ్రంథాలయ సంస్థల్లో ఆడిట్ పూర్తి చేశారు. యూనివర్సిటీలో చేపట్టాల్సి ఉంది.

# ప్రభుత్వం కృషి చేస్తుంది








నవభూమి
నల్లగొండ
అనుబంధం
24 సెప్టెంబర్,2024 మంగళవారం పేజీలు:5
www.epaper.navabhoomi.in

# యువజనోత్సవాలకు వేళాయె



**నల్గొండ -నవభూమి:** జిల్లా స్థాయి యువజనోత్సవాలు నల్గొండలోని కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 27న జరగనున్నాయి.15 నుంచి 29 సంవత్సరాల లోపు వయసు ఉన్న యువతీయువకులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో పన్నెండు అంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు.పోటీలు జరిగే అంశాలు..జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో ఫోక్ డాన్స్, సాంగ్(గ్రూప్), ఫోక్ డాన్స్, సాంగ్(సోలో), కవిత్వం, వ్యాసరచన, ఉపన్యాసం (హిందీ, ఇంగ్లిష్), పెయింటింగ్, హస్తకళలు, వస్త్రాలు, వ్యవసాయ ఉత్పత్తి (ఆగ్రో ప్రొడక్ట్స్), థీమాటిక్ కంప్లీషన్స్ (సైన్స్ మేళా)లలో పోటీలు నిర్వహించనున్నారు. ప్రతి అంశంలో విజేతలను నిర్ణయించి ప్రథమ స్థానం పొందిన వారిని హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతారు. సైన్స్ టెక్నాలజీలో యువత చేసిన కొత్త ప్రాజెక్టును ప్రదర్శనకు తీసుకురావాల్సి ఉంటుంది. ఇందులో వ్యక్తిగతంగా లేదా గ్రూప్‌గా పాల్గొనవచ్చు.25లోపు నమోదుకు అవకాశం..జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో పాల్గొనే వారు తమ ఎంట్రీలను ఈ నెల 25వ తేది సాయంత్రం 5గంటల లోపు పంపాలి. యువజన సర్వీసుల కార్యాలయం నల్గొండకు చెందిన సిబ్బంది చరవాణి నెంబరు 89789 00854కు తమ పేర్లను వాట్సప్ ద్వారా గాని, ఫోన్ ద్వారా గాని కార్యాలయం పనిదినాల్లో పంపించాలని జిల్లా యువజన, క్రీడల అధికారి సీహెచ్.విష్ణుమూర్తిగౌడ్ తెలిపారు.అర్హతలు..గత మూడేళ్లలో నిర్వహించిన జాతీయ యువజనోత్సవాల్లో పాల్గొన్న యువతీయువకులు గాని, గ్రూప్‌లు గాని ప్రస్తుతం నిర్వహిస్తున్న వేడుకల్లో పాల్గొనడానికి అనర్హులు. పోటీల్లో పాల్గొనే అంశానికి సంబంధించి సామగ్రిని పోటీదారులే వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది. వారి సొంత రవాణా ఖర్చులతో పోటీలకు హాజరుకావాల్సి ఉంటుంది. జానపద బృంద నృత్యం, జానపద బృంద పాటలో 10 మంది కంటే ఎక్కువ ఉండరాదు. నృత్యంలో అయిదుగురు, ఫోక్ సాంగ్ సోలో అయిదుగురి కంటే ఎక్కువ ఉండరాదు. ఈ పోటీల్లో రికార్డు చేసిన క్యాసెట్‌లు గాని పెన్‌డ్రైవ్‌లు గాని అనుమతించరు. లైవ్‌గా ప్రదర్శించాల్సి ఉంటుంది. జానపద బృంద, ఏక నృత్యానికి గరిష్ఠంగా 15 నిమిషాలు, జానపద బృంద, ఏక పాటలకు గరిష్ఠంగా ఏడు నిముషాల సమయం కేటాయిస్తారు.



### వ్యయ ప్రయాసలు తగ్గించేందుకు

# డివిజన్ స్థాయి ప్రజావాణి

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదు

### ఎమ్మెల్యే బిఎల్ఆర్







**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 23:-** మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ రోగులతో మాట్లాడారు. అనంతరం సిబ్బందిని కలిసి ఉదయాన్నే ఓపి ఉండటం వలన రోగులు దూరప్రాంతాల నుంచి వచ్చి వెయిట్ చేస్తూ ఉండటం తగదన్నారు.వైద్యులు సిబ్బంది సమయ పాలన పాటించాలని 10 గంటల వరకు ప్రతిఒక్కరూ అందుబాటులో ఉంటూ వారికి త్వరగా వైద్యమందేలా చూడాలని అన్నారు.ముఖ్యంగా హాస్పిటల్ కు వచ్చిన గర్భిణీలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని వారిని ఎక్కువ సమయం వెయిటింగ్ చేయించకూడదని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## 24 బస్తాల పిడిఎస్ బియ్యం పట్టివేత

**పెన్౼ పహాడ్౼ సెప్టెంబర్ 23 (నవభూమి)** మండల పరిధిలోని నాగులపాటి అన్నార%శీ% గ్రామానికి చెందిన పిండిపోలు పర్వతాలు తండ్రి పుల్లయ్య అను అతను మిర్యాల గూడెం నివాసం ఉంటున్నాడు నిన్నటి రోజు సాయంత్రం 6 గంటలకు అన్నారం గ్రామానికి చెందిన నకిరేకంటి బిక్షం ఇంటి వద్దకు వచ్చి కొన్ని బియ్యము మీ ఇంట్లో వేసుకొని మరుసటి రోజు తీసుకుని వెళ్తానని చెప్పగా అందుకు నకిరేకంటి బిక్షం ఒప్పుకున్నాడు. అదేరోజు రాత్రి సమయంలో పిండిపోలు పర్వతాలు 24 బస్తాల పిడిఎస్ రైస్ ను తీసుకుని వచ్చి నకరికంటి బిక్షం ఇంటి ముందు గల రేకుల షెడ్డులో దాచి ఉంచగా సోమవారం రోజు ఉదయం సుమారు 9 గంటల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై పెరిక రవీందర్ పెన్ పహాడ్ అట్టి 24 బస్తాలు మొత్తం తొమ్మిది క్వింటాల పిడిఎస్ రైస్ పట్టుబడి చేసినాడు . నకిరేకంటి భిక్షానికి అవి పిడిఎస్ బియ్యం అని తెలియకపోవడంతో అయోమయానికి గురి అయినా డు తెలియక మోసపోయానని తెలిపినాడు విచారణ చేసి పిండిపూలు పర్వతాలు పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపినారు

### వ్యయ ప్రయాసలు తగ్గించేందుకు డివిజన్

# స్థాయి ప్రజావాణి

- ప్రారంభం రోజు 14 ఫిర్యాదులు, దరఖాస్తులు
- సబ్ కలెక్టర్ నారాయణ అమిత్







**మిర్యాలగూడ సెప్టెంబర్ 23:-** ప్రజానీకానికి వ్యయప్రయాసలు తగ్గించేందుకు మిర్యాలగూడ డివిజన్ స్థాయిలో ప్రజావాణినినిర్వహిస్తున్నామని సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ అన్నారు. సోమవారం ఉదయం పదిన్నర గంటలకు ప్రజావాణిని ఆయన ప్రారంభించారు. ప్రజావాణికి డివిజన్ లోని అన్ని శాఖల అధికారులు పాల్గొనగా సుమారు 14 దరఖాస్తులు, ఫిర్యాదులు ప్రజల నుండి వచ్చాయని ఆయన తెలిపారు. మిర్యాలగూడ మండల తహసీల్దార్ కు 3, మాడ్గులపల్లి తహసీల్దార్ కు 1, ఇఇ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు 1, నీటిపారుదల శాఖ డిఇఇకు 1, తహసీల్దార్ దామరచర్ల 3, నీటిపారుదల శాఖ ఈఈ డివిజన్-3 కు ఒక, మున్సిపాలిటీకి 3 దరఖాస్తులు వచ్చాయని సబ్ కలెక్టర్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులు, ఫిర్యాదులు సంబంధిత శాఖ అధికారులకు పంపించడం జరిగిందని, సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్ నగర్ గ్రామపంచాయతీ శివారులోని రైస్ మిల్లు జలకాలుష్యం వల్ల పంటలు నష్టపోతున్నారని చర్యలు తీసుకోవాలని టిడిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సైదానాయక్ ఫిర్యాదులో కోరారు. అదే విదంగా అందరికీ రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు ఉబ్బపల్లి కాశయ్య ఇచ్చిన ఫిర్యాదులో కోరారు. ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కు అక్టోబర్ 8, 2023లో కేటాయించిన 2 గుంటల భూమిని తమకు ఇవ్వాలని యూనియన్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎండీ. నాజర్ మీర్జా సమర్పించిన ఫిర్యాదులో కోరారు. సమావేశంలో డిఎఓ శ్రీనివాసశర్మ, తహసీల్దార్ ఎన్. హరిబాబు, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, ఎడిఎ బి. దేవ్ సింగ్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ గీతావాణి, ఐసీడిఎస్ పిఓ ఆర్.మమత, ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ, డిఎల్పిఓ రాఘవరావు, ఎఎస్పిడబ్లుఓ వెంకటకృష్ణ, మిషన్ భగీరథ డిఇఇ ఎండీ.అన్వర్, డిఇఇ గోపినాథ్, విద్యుత్ ఎఇ వెంకటేశ్వర్లు, హార్టికల్చర్ ఆఫీసర్ నసీమాబేగం, మండల పశువైద్యాధికారి డాక్టర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# రుణ బకాయి..కట్టాల్సిందే!

**రాజాపేట, -నవభూమి:** పొదుపు పాటిస్తూనే..బ్యాంకులు, సంస్థల నుంచి రాయితీ రుణాలు తీసుకుని వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు మహిళా సంఘాల సభ్యులు. కొన్ని సంఘాలు మాత్రం బ్యాంకు రుణ వాయిదాలను సకాలంలో చెల్లించకపోవడంతో బకాయిలు పెరిగిపోతున్నాయనే వాదన వినిపిస్తోంది. ఫలితంగా యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా సంఘాలకు పలు రకాల రుణాలు సరిగ్గా అందని పరిస్థితి ఏర్పడింది. చెల్లించేది కొద్ది మొత్తమే అయినా జాప్యం కారణంగా వడ్డీతో కలిపి గుదిబండలా మారుతోంది. ముఖ్యంగా బకాయిల వసూళ్లపై సెర్ప్ (గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ) ప్రత్యేక డ్రైవ్ చేపడుతూ రికవరీకి చర్యలు చేపట్టింది. క్షేత్రస్థాయిలో సిబ్బందికి అవగాహన కల్పిస్తూ సభ్యులకు వివరించి బకాయిలు చెల్లించేలా చూడాలని భావిస్తోంది. ఈ విషయమై గత కొద్ది రోజులుగా గ్రామాల్లో సిబ్బంది ఇంటింటికి వెళ్లి బకాయిలు చెల్లించే విషయమై వారికి తెలుపుతున్నారు. తద్వారా ప్రభుత్వ పరంగా అందే ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందని వివరిస్తున్నారు.మూడు నెలలు చెల్లించకపోతే..సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను వాయిదాల రూపంలో ప్రతి నెలా చెల్లిస్తుంటారు. వరుసగా మూడు నెలల పాటు చెల్లించకపోతే ఎన్పీఏ (నాన్ పెర్ఫార్మెన్స్ అకౌంట్స్)గా పరిగణిస్తారు.పలువురు ఉపాధి నిమిత్తం వలస వెళ్లడం, అనుకోని విపత్తు కారణంగా ఆర్థిక ఇబ్బందులు తలెత్తడం, తదితర కారణాలతో వాయిదాలు సకాలంలో చెల్లించలేక పోతున్నారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యం మేర బ్యాంకు రుణాలను న్యూఎంటర్ ప్రైజెస్ పేరిట స్త్రీనిధి రుణాలు అందిస్తున్నారు. ఇదే సమయంలో సెర్ఫ్ అధికారులు ఎన్పీఏపై ప్రత్యేక దృష్టి సారిస్తుండటం విశేషం.ఇంటింటికీ తిరుగుతూ..బకాయిల వసూళ్లపై కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారు. సంఘాల సభ్యులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా మొండి బకాయిలు అధికంగా ఉండటంతో ఉన్నతాధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపడుతూ ఎన్పీఏను తగ్గించేందుకు యత్నిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నాం రామకృష్ణ, స్త్రీనిధి ప్రాంతీయ మేనేజర్, యాదాద్రి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి ఆదేశాల మేరకు రుణాలు చెల్లించకుండా పెండింగ్‌లో ఉన్న సంఘాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ రికవరీకి చర్యలు తీసుకుంటున్నాం. సిబ్బందితో సైతం ప్రత్యేకంగా సమీక్షిస్తూ ఎన్పీఏ శాతం తగ్గించేందుకు అన్ని రకాలుగా కృషి చేస్తున్నాం. సకాలంలో రుణాలు చెల్లిస్తే కలిగే ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో సిబ్బంది ద్వారా వివరిస్తూ వాయిదాలు చెల్లించేలా చూస్తున్నాం.



# ధ్వంసమైన రోడ్డు డివైడర్‌ను నిర్మించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణ : ఎస్ఐ మోహన్



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 23:**మిర్యాలగూడ పట్టణంలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నుండి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వరకు రోడ్డు మధ్యలో వుండే డివైడర్ కొన్ని చోట్ల ధ్వంసమై కొంతమంది రోడ్డుకు అటు ఇటు బైక్లతో రోడ్డు ను దాటుతుండగా దాటే వారి వల్ల పాదచారులకు, వాహన దారులకు కలిగే ఇబ్బందిని గమనించిన పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ బాబు ప్రమాద నివారణకు తనకు తెలిసిన వారి సహకారముతో కంకర, సిమెంట్ తో డివైడర్ ను నిర్మించారు. అక్కడే వుండి ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసుకుంటూ పని చేయించినందుకు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేసినారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రమాదం జరిగినాక హాస్పటల్స్ కు వెళ్లి ఇల్లు, ఒళ్ళు గుల్ల చేసుకునే బదులు ప్రతిఒక్కరూ తమ వంతు బాధ్యతగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ పట్టణాన్ని ట్రాఫిక్ విభాగములో, ప్రమాదాల నివారణలో అగ్రగామిగా నిలపాలని కోరారు. ఈ కార్యక్రమములో ఏఎస్ఐ జాఫర్,కానిస్టేబుల్స్ క్రాంతి, నాగరాజు, సత్యనారాయణ, హోమ్ గార్డ్ కొడిరెక్క కిరణ్ లు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలంటూ సీఐటీయు బ్లాక్ డే

## నూతన చట్టాల ప్రతులు దగ్ధం

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 23:-** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త కార్మిక చట్టాలను రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల పిలుపుమేరకు సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో బ్లాక్ డేలో భాగంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కొత్త చట్టాల ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల సాధన కోసం కార్మికుల సంఘాలు ఏర్పాటు చేసుకుంటారని అలా కాకుండా కొత్త చట్టం తీసుకొచ్చి కార్మికుల ఐక్యతను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. పనికి తగ్గ వేతనం పొందే విధంగా కార్మికులు పోరాటం చేస్తారని, కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలు తీసుకొచ్చారని ఆరోపించారు. కార్మికులకు నష్టం కలిగే నాలుగు కొత్త చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్రెడ్డి, సిఐటియు నాయకులు మంద రాజు, గోవర్ధన్రెడ్డి, సోములు, క్రాంతి, సతీష్, గౌస్, అజీమ్, వెంకన్న, ఎల్లమ్మ పాల్గొన్నారు.




## అర్హత కలిగిన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ అందించే విధంగా

# ప్రభుత్వం కృషి చేస్తుంది









**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 22** డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అర్హత కలిగిన ప్రతి రైతుకు కచ్చితంగా 2 లక్షల రుణమాఫీ కచ్చితంగా అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పురపాలక కేంద్రంలో సోమవారం పోచంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్థ వార్షిక సర్వసభ్య సమావేశ కార్యక్రమాన్ని చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్దని ఆయన అన్నారు. అందరి రైతులకు దసరా వరకు రైతు భరోసా అందించడానికి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక సహకార సంఘాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. పోచంపల్లి పిఎసిఎస్ సెంటర్కు ధాన్యం కొనుగోలు సంబంధించిన కమిషన్ రెండు కోట్ల 50 లక్షల వెంటనే మంజూరు చేస్తున్నానని ఆయన తెలిపారు. రైతులకు రుణాలు అందించే విధంగా పోచంపల్లి డిసిసి బ్యాంకు 50 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని ఆయన అన్నారు. రైతుల సంక్షేమం కోసం భరోసా అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా



చైర్మన్ పాలకమండలి ఆయనని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ , మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ , మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి , పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ , నాయకులు కోట మల్లారెడ్డి ,రావుల శేఖర్ రెడ్డి , మాజీ చైర్మన్ సిద్ధగుని రంగయ్య,కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు మద్ది చంద్రారెడ్డి , రామసాని చంద్రశేఖర్ రెడ్డి , రాజ మల్లేష్ , ఉండాటి మల్లేష్ , మైల గణేష్ , ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, అలివేలు , నల్లకిష్టమ్మ , ఎడ్ల సహదేవ్ , కంబాలపల్లి సత్తయ్య , గుర్రం నర్సిరెడ్డి , సీఈవో బాల్రెడ్డి, సిబ్బంది శ్రీధర్ రెడ్డి, నాయకులు , రైతులు , తదితరులు పాల్గొన్నారు

# వ్యర్థాలు చేరి..ఇబ్బందిగా మారి

**కోదాడ –నవభూమి:** వ్యాపారమే లక్ష్యంగా కోట్లు గడిస్తున్న మిల్లర్లకు ప్రజాజీవనంపై పట్టింపే కరవైంది. కొందరి స్వార్థపు ఆలోచనల కారణంగా రైస్ మిల్లుల చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలను కష్టాల్లోకి నెట్టేస్తుంది. మిల్లుల విడుదలవుతున్న మురుగు వ్యర్థాలతో స్థానికుల బతుకులు చిత్తవుతున్నాయి. కనీస ప్రమాణాలు పాటించని మిల్లర్లను అధికారులు మందలించక పోవడంతో వారికి అడ్డు అదుపు లేకుండా పోతోంది. మిల్లుల నుంచి వస్తున్న మురుగు నీరు కారణంగా పచ్చని పంట పొలాలతో పాటు భూగర్భజలాలు కాలుష్యానికి గురవుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ముడి బియ్యం, ఉడకబెట్టిన బియ్యం అనే రెండు వేర్వేరు పద్ధతుల ద్వారా బియ్యం ఉత్పత్తి అవుతాయి. ముడి బియ్యం ఉత్పత్తి చేసే మిల్లుల ద్వారా వాయు కాలుష్యం మాత్రమే అవుతుండగా, ఉడకబెట్టిన బియ్యం ఉత్పత్తి చేసే పారాబాయిల్డ్ మిల్లులతో వాయు కాలుష్యంతో పాటు విడుదల చేసే వ్యర్థ జలాల కారణంగా భూగర్భనీరు కాలుష్యానికి గురవుతున్నాయి. వ్యర్థ నీరు బయటకు రాకుండా ప్రతి నిర్వాహకుడు మిల్లు ఆవరణలో మురుగు నీటి శుద్ధి కేంద్రాలు(వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్)లను అమర్చుకోవాలి. ఇవి ఉంటేనే అధికారులు అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ కోదాడలో సగానికి పైగా మిల్లులు ఈ కేంద్రాలు లేకుండానే నడుస్తున్నాయి. దీంతో వ్యర్థ మురుగునీరు జనావాసాల్లోకి ప్రవేశించి అనారోగ్యాలకు కారణం అవుతున్నాయి. ఏళ్లుగా నెలకొన్న సమస్యను తమకున్న బలంతో మిల్లర్లు తప్పుదోవ పట్టిస్తూ కాలం గడుపుతున్నారు. ఒకవేళ ఫిర్యాదులు అందినా అధికారుల తనిఖీలు పేపరుకే పరిమితం అవుతున్నాయి. మా గోడు వినేవారే లేరు: నవీన్, కోమరబండ మిల్లులు ఉన్న ఐదు కిలోమీటర్ల మేర వాయు కాలుష్యం, జల కాలుష్యం అధికంగా ఉంది. ఇంట్లో నల్లటి దుమ్ము, ఇంటి బయట మురుగు నీటి వ్యర్థాలతో కాలం గడుపుతున్నాం. ఇప్పటి వరికు మిల్లులపై అనేక ఫిర్యాదులు అందించాం. పరిష్కార మార్గాలు మాత్రం శూన్యం. ప్రభుత్వం చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలి. నిబంధనలు పాటించకుంటే చర్యలు: శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి ఆర్డీవో, కోదాడ పారాబాయిల్డ్ మిల్లులలో మురుగు శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలి. నిబంధనలు పాటించని మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే పలుమార్లు హెచ్చరించాం.



## దూపాడులో రక్షణ లేని విద్యుత్ నియంత్రిక కేంద్రాలు

**పెన్‌పహాడ్ సెప్టెంబర్ 23 (నవభూమి)** మండల పరిధిలోని దూపాడు గ్రామంలో పాఠశాలకు వెళ్లే దారిలో 100 మీటర్ల వ్యవధిలో సీసీ రోడ్డుకు ఇరువైపులా మూడు రక్షణ లేని విద్యుత్ నియంత్రికరణ కేంద్రాలు ఏర్పాటు చేసినారు మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు వెళ్లే సిసి రోడ్డున మూడు నియంత్రికరణ విద్యుత్తు కేంద్రాలను రక్షణ లేకుండా రోడ్డుకు అతి సమీపంలో విద్యుత్తు ఎర్త్ వైర్లు ఉన్నాయి నిత్యం ఈ రోడ్డున గ్రామంలో నుండి విద్యార్థులు విద్యార్థినీలు నిత్యం పాఠశాలకు వెళుతూ ఉంటారు గ్రామములోని ప్రజలు బస్సు ప్రయాణం చేయుటకు ఆర్ అండ్ బి రోడ్డుకు వెళ్తూ ఉంటారు రక్షణ లేని విద్యుత్తు కేంద్రాలకు ఎర్త్ వైర్లకు తెలిసి తెలియక విద్యార్థులు తగిలితే పొరపాటున పట్టుకుంటే పెద్ద పెను ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు విద్యుత్ అధికారులు విద్యుత్ నియంత్రి కరణ కేంద్రాలు కు రక్షణ కల్పించి ఎర్త్ వైర్లకు సీసీ రోడ్డుకు దూరంలో ఏర్పాటు చేయాలని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు విద్యుత్ అధికారులను కోరుకుంటున్నారు

## నేడు ఆయిల్ ఫామ్ రైతులకు అవగాహన సదస్సు

### హార్టికల్చర్ ఆఫీసర్ నసీమా

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 23:-** ఈ నెల 24నమిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయం అవరణలోని రైతువేదికలో ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ తోటలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు డివిజన్ హార్టికల్చర్ ఆఫీసర్ నసీమా, మండల వ్యవసాయ అధికారి డి.సైదానాయక్ లు తెలిపారు. అవగాహన సదస్సుకు జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖాధికారి వివిఎస్ సాయిబాబా, ఎపిడి శ్రీనివాస్. సీనియర్ అగ్రోనమిస్ట్ డాక్టర్ సుబ్బారావు నల్లగొండ, సూర్యాపేట జిల్లాల పతంజలి హెడ్ బి.యాదగిరి, జిల్లా మేనేజర్ రవీందర్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ సుధాకర్ పాల్గొంటారని తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు చేపట్టాలి

### రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న దళిత సంఘాల నాయకులు

**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 23** భూదాన్ పోచంపల్లి మండలంలోని భీమనపల్లిలో గ్రామంలో సోమవారం అంబేద్కర్ విగ్రహ ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు చేపట్టాలని రెండో రోజు దీక్ష కార్యక్రమాన్ని దళిత సంఘాల నాయకులు ఆధ్వర్యంలో చేపట్టారు ఈ సందర్భంగా వివిధ దళ సంఘాలకు చెందిన నాయకులు దీక్ష లో కూర్చున్న నాయకులకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి బహుజన ప్రజాశక్తి రాష్ట్ర నాయకులు నల్ల లక్ష్మణ్, మీసాల గణేష్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు చేపట్టే వరకు రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్ము చంటి, మీసాల ప్రశాంత్, సుక్క జంగయ్య, కంచర్ల గణేష్ ,తదితరులు ఉన్నారు.





# రైతులకు కష్టాలు రానివ్వం: మంత్రి తుమ్మల



**ఆలేరు, -నవభూమి:** ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వేదికపై మంత్రి వెంకట్‌రెడ్డి, ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఏఎంసీ ఛైర్‌పర్సన్ చైతన్యరెడ్డి, తదితరులు వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి కష్టాలను రానివ్వబోదని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అధ్యక్షతన ఆదివారం ఆలేరులో జరిగిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే రూ.18 వేల కోట్లను రుణమాఫీగా రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రూ.2 లక్షలు పైబడి పంటరుణాలు ఉన్న రైతులకు రూ.2 లక్షలను ప్రస్తుత పంట కాలంలోనే మాఫీ చేస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు తీర్చుతూనే.. గత ప్రభుత్వం రైతుబంధుగా ఇవ్వాల్సిన రూ.7,600 కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వమే రైతులకు అందజేసిందన్నారు. చేనేత రంగానికి ఎంతైనా వెచ్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నల్గొండ ఉమ్మడి జిల్లాలో తాగు, సాగునీటి సమస్యలు మంత్రి కోమటిరెడ్డితో కలిసి పరిష్కరిస్తామన్నారు. ఆలేరు నియోజకవర్గంలో మార్కెటింగ్ శాఖాపరంగా గోదాములు నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరు చేస్తామన్నారు.ప్రమాణ స్వీకారం చేస్తున్న ఐనాల చైతన్యరెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. యాదాద్రి జిల్లాలో తాగు నీటికోసం రూ.210 కోట్ల మంజూరు చేశామని త్వరలో పనులు మొదలు పెడతామన్నారు. ఆలేరు నియోజకవర్గంలో రూ.140 కోట్లతో రహదారులు, వంతెనలకు సంబంధించిన పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు మల్లన్నసాగర్‌ను తీసుకువెళ్లి ఆలేరును ఎడారిగా మార్చారని ఆరోపించారు. 1.9 టీఎంసీల సామర్థ్యంతో గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణ పనులు నెల రోజుల్లోగా ప్రారంభిస్తామని, 1.5లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. నల్గొండ నియోజకవర్గానికి సమానంగా ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారికే పదవులు వస్తాయని, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుతుందన్నారు.ప్రభుత్వవిప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. గత భారాస పాలనలో ఆలేరు నియోజకవర్గం అన్నిరంగాల్లో నిర్లక్ష్యానికి గురైందని, అభివృద్ధికి నోచుకోలేదన్నారు.మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా ఐనాల చైతన్యరెడ్డి, వైస్ ఛైర్మన్‌గా పి.మదార్‌గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. మార్కెట్ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి కృషిచేస్తామన్నారు. కార్యక్రమానికి ముందు కాంగ్రెస్ శ్రేణులు ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. డీఎంవో సబిత, నార్మాక్స్ ఛైర్మన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, జనగాం ఉపేందర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముందస్తు జాగ్రత్తతో ముప్పు దూరం

**గరిడేపల్లి, -నవభూమి:** ఉమ్మడి నల్గొండ జిల్లాలో అధిక వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది.ఇటీవల కురిసిన వానలకు నీట మునిగిన పంట కోలుకుంటుండగానే మరోసారి వర్షం పడింది. అటు చీడపీడలు, అటు పురుగుల దాడి దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపనుండటంతో రైతులు కలవరపడుతున్నారు. దీన్ని అధిగమించడానికి ముందస్తు చర్యలు, యాజమాన్య పద్ధతులు పాటించాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో సాగైన ప్రధాన పంటలు వరి, కంది, పత్తి, పెసర, మినుము, మిరప, వేరుసెనగతో పాటు కూరగాయల పంటలూ అధిక వర్షాలకు దెబ్బతింటున్నాయి. ఇటీవల వ్యవసాయ శాస్త్రవేత్తలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించి పంటలను పరిశీలించారు. వివిధ దశల్లో ఉన్న పంటలను కాపాడుకోవడానికి ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త అరిగేల కిరణ్ సూచిస్తున్నారు.వరిలో సస్యరక్షణ చర్యలు ముందుగా వేసిన వరి చిరుపొట్ట దశలో ఉండగా ఆలస్యంగా వేసిన మరికొన్ని పొలాలు పిలక దశకు చేరాయి. వర్షాలకు నత్రజని ఎక్కువగా(30 శాతం) మొక్కకు అందుతుంది. రైతులు రెండోసారి యూరియాను పూర్తిగా తగ్గించాలి. మొక్క ఎదుగుదల, పచ్చదనం బట్టి అసలు వేయకపోవడమే మంచిది. ఎందుకంటే అగ్గితెగులు ఆశిస్తే నష్టం ఎక్కువగా ఉంటుంది. ఆఖరి దఫాగా 10-15 కిలోల పొటాష్‌తో పాటు 15-20 కిలోల యూరియా కలిపి వేస్తే సరిపోతుంది. కాపర్ శిలీంద్ర నాశనులను ఇప్పుడు పిచికారీ చేయవద్దు. అధిక వర్షానికి ఉక్కపోత వాతావరణం ఉంటే గాలిలో అధిక తేమ ఉండి సుడిదోమ ఆశిస్తుంది. వర్షాలకు వరి పసుపు రంగుకు మారడం, కొనల చివరి ఎండిపోయినట్లుగా తెల్లగా ఉంటుంది. వానలు తగ్గిన తర్వాత పైపాటుగా ఎరువులు వేయాలి.కందికి తేమ బెంగ కంది వేసిన నేలలు అధిక తేమను తట్టుకోలేవు. వర్షం వల్ల నేలలో అధిక తేమ చేరినపుడు పైపాటుగా మల్టీ కే లేదా 19:19:19 వంటి పోషకాలు అందించాలి. కందికి ఆశించే తెగులును గుర్తించి వెంటనే సస్యరక్షణ చేపట్టాలి.కూరగాయలు నేలకు తాకొద్దు కూరగాయల తోటల్లో దుంపలకు నీటి నిల్వ వల్ల పోషకాలు తగ్గుతాయి. వెంటనే లోతైన కాల్వలు ఏర్పాటుచేసి వర్షం నీరు తొలగించి 19:19:19 లేదా 14:35:14 వంటి పైపాటు పోషకాలు నేరుగా పిచికారీ ద్వారా అందించాలి. కాయల సంఖ్య ఎక్కువగా ఉండి నేలకు తాకి నీళ్లలో ఉంటే తగిన జాగ్రత్తలు పాటించాలి.పత్తిలో నీరు ఉండొద్దు పత్తి పంటలో అధిక వర్షాలకు నీరు నిల్వ ఉంట్టే కాల్వలు తీసి మురుగు(బురద) లేకుండా తొలగించాలి. ఈ వర్షానికి ఎండుతెగులు వస్తుంది. నివారణకు కార్బండిజమ్ ఒక గ్రాము లీటరు నీటిలో కలిపి మొక్కల మొదళ్ల వద్ద పంపు నాజిల్ తీసి ద్రావణం పోయాలి. వర్షం తగ్గిన వెంటనే 20 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ వేసుకోవాలి.



# రాజీవ్ నగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షులుగా తాటి యాదగిరి



**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 23** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శివారు కాలనీ అయిన రాజీవ్ నగర్ కాలనీలో సోమవారం కాలనీవాసుల సర్వసభ్య సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తాటి యాదగిరి, గౌరవ అధ్యక్షులు ఎలుమటి బస్వారెడ్డి, ఉపాధ్యక్షులు ఎలగందుల శ్రీను, ప్రధాన కార్యదర్శి అంబటి అనిల్, కోశాధికారి చిటికల యాదగిరి, గౌరవ సభ్యులు పగిడిమర్రి ప్రవీణ్ కుమార్, పొన్నకోట నరసింహను ఎన్నుకున్నారు.

# బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ మహేష్ నిరాహారదీక్ష



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 23:–**తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బిసి విద్యార్థి సంఘాల నాయకులు మహేష్ కుమార్ గౌధ్ స్థానిక సబ్ కలెక్టరేట్ ముందు సోమవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు చిలుకూరు శ్యాం మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మ్యానిపోస్ట్ లో బీసీ లకు కుల గణన చేసి చట్టసభలలో రిజర్వేషన్లు కల్పిస్తానని అధికారం చేపట్టి ఇంత వరకు చేయకపోవడం బిసిలకు అన్యాయం చేశారన్నారు. ప్రభుత్వానికి బిసిల ఐక్యత వచ్చే ఎన్నికల్లో చూపి బుద్ధి చెప్పాలని బిజెపి నాయకులు చిలుకూరి శ్యామ్ డిమాండ్ చేశారు. నిరాహార దీక్షకు, మహేష్ గౌడ్ కు మాజీ మున్సిపల్ చైర్మన్ బంటు సైదులు పూర్తి మద్దతు తెలిపారు.

# అందని ఉపకారం.. తప్పని కష్టకాలం

**భువనగిరి –నవభూమి:** ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో ఎస్సీ విద్యార్థులకు ఉపకార వేతనాలు, బోధన రుసుంలు ఏళ్ల తరబడి మంజూరు కావడం లేదు. పేద వర్గాల విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండేళ్లుగా పూర్తి స్థాయిలో విద్యార్థులకు ఉపకార వేతనాలు, యాజమాన్యాలకు బోధన రుసుంలు అందకపోగా, తాజాగా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అధికారులు ప్రకటించడం గమనార్హం. జిల్లా అధికారులు తమకు అందిన దరఖాస్తులను ఈ– కుబేర్‌లో అప్‌లోడ్ చేసినప్పటికీ అత్యధిక విద్యార్థులు, యాజమాన్యాల ఖాతాల్లో నిధులు జమకావడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ కారణంగా ఆయా ఫీజులపై చదువులు కొనసాగించే పేద విద్యార్థులు కొందరు విద్యకు దూరమవుతున్నారు. చదువు పూర్తయినప్పటికి బోధన రుసం చెల్లించ లేదని కొన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడానికి ఇబ్బందులు పెడుతుండటంతో విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఎస్సీ సామాజిక వర్గం విద్యార్థులకు ప్రభుత్వం ఏటా ఉపకార వేతనాలు, బోధనా ఫీజులు మంజూరు చేస్తుంది. అర్హులైన వారు చదువుతున్న కోర్సుకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి ఏటా ప్రభుత్వం రూ. 3వేల నుంచి రూ. 5వేల వరకు ఉపకారవేతనాలు మంజూరు చేస్తుంది. విద్యాసంస్థల యాజమాన్యాలకు కోర్సునుబట్టి రూ. 40 వేల నుంచి రూ. 1. 20 లక్షల వరకు బోధన రుసుం మంజూరు చేస్తుంది. ఇది నేరుగా విద్యార్థి పేరిట కళాశాల యాజమాన్యాల ఖాతాలో జమవుతుంది. విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా అందిన దరఖాస్తుల్లో అర్హులను ఎంపిక చేసి జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి మంజూరుకు ప్రభుత్వానికి పంపిస్తారు.

# కిశోరబాలికలకు వైద్య పరీక్షలు






**మిర్యాలగూడ సెప్టెంబర్ 23:–** మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పి క్యాంపు సెక్టార్ పరిధిలో అశోకనగర్ లోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో కిషోరబాలికలకు ఐసీడిఎస్ పిఓ ఆర్.మమత ఆధ్వర్యంలో ప్రకాష్నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిపుణ్ రక్త పరీక్షలు నిర్వహించారు. పోషణమాసంలో భాగంగా కిషోరబాలికలకు పోషకాహర ప్రాముఖ్యత గురించి రక్తహీనత వలన కలిగే నష్టాల గుర్చి వివరిస్తూ ప్రతి ఒక్క బాలిక చదువుపై దృష్టిపెట్టి ఉన్నతస్థాయికి ఎదగాలని, మంచి భవిష్యత్తును అందుకోవాలన్నారు. సీజన్లో లభించే పండ్లు, ఆకుకూరలు, బెల్లం, నువ్వులు, చిరుధాన్యాలు ప్రతి ఒక్కరు కిషోరబాలికలు తీసుకోవాల్సిందిగా సూపరవైజర్ లీలకుమారి అవగాహన కల్పించారు. వైద్యాధికారి డాక్టర్ నిపుణ్ మాట్లాడుతూ మంచి ఆహారం తీసుకోవాలని, మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండాలని చెప్పారు. పోషణమాసం షెడ్యూల్ ఎన్హెచ్టీఎస్ డేటా పోషణ ట్రాకర్ డేటా, ఎస్ఎఎం, ఎన్ఎఎం, తక్కువ బరువున్న వాళ్లని ఫాలో అప్ చేయడం, ఎదుగుదల పర్యవేక్షించడం జరిగిందన్నరు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు గీత, విజయలక్ష్మి, జ్యోతి, లతీఫసుల్తానా, ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణి, ఎఎన్ఎం నాగమణి, ఆశవర్కర్ రాణి పాల్గొన్నారు.

# బాధితులకు అండగా ఉండటం అభినందనీయం

**కోదాడ –నవభూమి:** వరద బాధితులకు స్వేరోస్ అండగా ఉండటం అభినందనీయమని బీఆర్ఎస్ రాష్ట్ర నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని కూచిపూడి, తొగర్రాయి గ్రామాల్లో ఇటీవల వరదలతో నష్టపోయిన కుటుంబాలకు ఆదివారం స్వేరోస్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర సరుకులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వేరోస్ సొంత ఖర్చులతో బాధితులకు అండగా నిలవడం ఎంతో అభినందనీయమన్నారు. దాతృత్వ గుణాన్ని కలిగి సహకరించడం స్వేరోస్ లక్షణాల్లో ముఖ్యమన్నారు. కార్యక్రమంలో స్వేరోస్ నెట్‌వర్క్ వైస్‌చైర్మన్ బాలప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు చిలకబత్తిని వీరన్న, చెరుకుపల్లి కిరణ్, మచ్చా నర్సయ్య, మైలారం జగన్, వీరస్వామి, నాగార్జున, లక్ష్మణ్, సునిత, కనకతార, పద్మ, ధనమ్మ, అంబేడ్కర్, శాంసన్, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో: మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో వరద బాధితులకు కాంగ్రెస్ నాయకులు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు ఇర్ల సీతారాంరెడ్డి, రేపూరి వెంకటాచారి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, శరభయ్య, రెడ్డిపూడి అనంతరామయ్య, శెట్టి పూర్ణచందర్‌రావు, శెట్టి నాంచారయ్య, డైరెక్టర్ శెట్టి శ్రీనివాసరావు, చేప తిరపయ్య, చేతుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ టూ బుద్ధవనం



**నాగార్జునసాగర్, –నవభూమి:** తెలంగా ణ పర్యాటక శాఖ, హైదరాబాద్ బైక్ రైడర్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన బుద్ధవనం నిర్వాణ ద్విచక్ర వాహన ర్యాలీ ఆదివారం మధ్యా హ్నం సాగర్ బుద్ధవనానికి చేరుకుంది. హైదరాబాద్‌లో ద్విచక్ర వాహన ర్యాలీని పర్యాకటశాఖ మం త్రి జూపల్లి కృష్ణారావు జెండా ఊపి ప్రారంభించా రు. ఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ అభివృద్ధి చైర్మన్ పటేల్ రమేషరెడ్డి, ఎండీ ప్రకాషరెడ్డి పాల్గొని మంత్రులతో సహా పది కిలోమీటర్లు ర్యాలీలో ప్రయాణించారు. బైక్ రైడర్లతో మంత్రి ర్యాలీలో పాల్గొని వారిలో ఉత్సాహాన్ని నింపారు. విఖ్యాంత్ కత్రి ఆధ్వర్యంలో సాగర్‌లో బుద్ధవనానికి మధ్యా హ్నం 1 గంటకు ద్విచక్రవాహన ర్యాలీ బుద్ధవనాని కి చేరుకుంది. బుద్ధవనంలో వారికి మార్కెటింగ్ జీ ఎం అంజిరెడ్డి, వాటర్ ఫ్లూయిడ్ జీఎం ఇబ్రహీం, శిల్పి శ్యాంలు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఒగ్గు కథ కళాకారుల తో సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. అనంతరం బుద్ధవనంలో మహాస్తూపం చుట్టూ మూడు సార్లు బైక్‌లను తిప్పారు. అనంతరం బుద్ధుని పాదాలు, చరిత వనం, జాతక వనం, ధ్యాన వనం, స్తూప వనాలను తిలకించారు. ద్విచక్ర వాహన ర్యాలీలో పాల్గొన్న వారికి రాష్ట్ర పర్యాటక శాఖ తరపున ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం విజయవిహార్ వెనక ఉన్న లాంచీస్టేషన్‌కు చేరుకొని పర్యాటక శాఖ లాంచీలో జలాశయంలో జాలీ ట్రిప్పులో తిరిగారు. ఆ తర్వాత తెలంగాణ టూరిజం హోటళ్లలో రాష్ట్రంలో ఎక్కడ గదులు బుక్ చేసుకున్నా 30 శాతం రాయితీ ఇచ్చేలా కూపన్లు అందజేశారు. సాగర్‌లో పర్యాటకుల సందడి సాగర్‌లో ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. సాగర్ అందాలను తిలకించేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు వచ్చా రు. దీంతో సాగర్‌లోని పర్యాటక ప్రాంతాలు బుద్ధవనం, అనుపు ఎత్తిపోతల, విజయవిహార్, కొత్త వంతెన ప్రాంతాల్లో పర్యాటకుల రద్దీ నెలకొంది. మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన బౌద్ధమతస్థులు నాగార్జునకొండ, బుద్ధవనాన్ని సందర్శించారు.

# ఎంబీ.కెనాల్ ఎస్కేప్ నుంచి బూరుగడ్డ చెరువుకు భారీగా వరద

**హుజూర్‌నగర్:–నవభూమి:** మండల పరిధిలోని గోపాలపురం–బూరుగడ్డ గ్రామాల మధ్య మళ్లీ రాకపోకలు నిలిచిపోయాయి. శనివారం సాయంత్రం భారీ వర్షం కురవడం తో పాటు ఎంబీ కెనాల్‌కు 14వ కిలోమీటర్ వద్ద బూరుగడ్డ ఎస్కేపను ఎత్తడంతో భారీగా వరద బూరుగడ్డ నల్లచెరువుకు వచ్చి చేరింది. దీంతో రెండోసారి బూరుగడ్డ రహదారికి గండి పెట్టారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బూరుగడ్డ గ్రామంలోని నల్లచెరువు శివాలయం వద్ద గండిపడి రోడ్డు కొట్టుకుపోయింది. కొద్ది రోజుల క్రితం చెరువుకట్ట మరమ్మతులతోపాటు వరదలో కొట్టుకుపోయిన రోడ్డును పునర్నిర్మించి గ్రామాల మధ్య రాకపోకలను పునరుద్ధరించారు. ఇదిలా ఉండగా శనివారం కురిసిన భారీ వర్షానికి చెరువు నిండగా కట్టతెగిపోయే ప్రమాదం ఏర్పడింది. దీనికితోడు ఎంబీ.కెనాల్‌కు ఉన్న ఎస్కేపను లేపడంతో బూరుగడ్డచెరువుకు వరద భారీ మొత్తంలో వచ్చి చేరింది. ఓ వైపు వర్షం, మరోవైపు ఎస్కేప్ నుంచి భారీగా వరద రావడంతో బూరుగడ్డ చెరువు నిండి తెగిపో యే ప్రమాదం ఏర్పడటంతో స్థానికులు రహదారికి గండికొట్టారు. దీంతో చెరువుకట్ట పనులకు ఆటం కం కలగడంతో పాటు గతంలో రోడ్డుకు వేసిన గూనల్లోని రాళ్లు కొట్టుకుపోయాయి. ఫలితంగా కరక్కాయలగూడెం, బూరుగడ్డ, మాచవరం గ్రామాల నుంచి గోపాలపురం, హుజూర్‌నగర్‌కు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రోడ్డుకు గండికొట్టడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్థులు తెలిపారు. ఇదిలా ఉండగా, భారీ వర్షాలతో నల్లచెరువు తెగిపోవడంతో బూరుగడ్డలోని సుమారు 500ఎకరాల పంట నష్టం జరిగింది.

